

G.Rajesh B.E.,
Chief Editor

# INB టైమ్స్

తెలుగు దినపత్రిక
మేము సామాన్యుడు వైపు




Published from:TELANGANA | EDDITOR:G RAJESH | ఆదివారం :22-12-2024 | Inbtimes.com | సంపుటి:3 సంచిక:204 పేజీలు:4

WWW.INBTVNEWS.COM | PUBLISHED FROM HYDERABAD,KHAMMAM,WARANGAL,MEDAK,MAHABUB NAGAR,NALAGONDA,KARIM NAGAR | Email:inbtimes@gmail.com


# రైతు క్షేమమే అజెండా





మిగతా 2వ పేజీ లో



## తెలుగు రాష్ట్రాల్ల నెత్తురొడన రహదారులు..
## ఏడుగురు దుర్మరణం



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ మడకశిర డిసెంబర్ 21 : తెలుగు రాష్ట్రాల్లో రహదారులు నెత్తురోడాయి. సత్యసాయి, నల్గొండ జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు దుర్మరణం చెందారు. పలువరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.బుళ్లసముద్రం నేషనల్ హైవేపై శనివారం తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని మినీ వ్యాను ఢీ కొట్టింది.


## గ్యాస్ ట్యాంకర్ ట్రక్కు ఢీ.. 40 వాహనాలు అగ్నికి ఆహుతి..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ జైపూర్ డిసెంబర్ 21 : 11 మంది సజీవ దహనం.. భయంకరమైన రాజస్థాన్ లోని జైపూర్ నుంచి అజ్మీర్ వెళ్లే హైవేపై శుక్రవారం ఉదయం ఘోర ప్రమదం జరిగింది. ఉదయం 6 గంటల సమయం కావడంతో రద్దీ తక్కువగా ఉంది. వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ, ఒక్కసారిగా కిలోమీటరు మేర మంటలు చెలరేగాయి.

## అయిబాబోయ్.. ఎంత పే..ద్ద వింత ఆకారం..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ కుటై తైమూర్ డిసెంబర్ 21 : చూస్తే గుండెల్లో గుబులుపొలిటిక్స్ ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్నెట్లో నిత్యం అనేక తెగ సందడి చేస్తుంటాయి. వీటిలో ముఖ్యంగా జంతువులు, సరీసృపాలకు సంబంధించిన వీడియోలు అయితే.. ఆసక్తిని చూపిస్తుంటారు. తెలంగాణ సింహం, పులి, చిరుత, మొసలి, కింగ్ కోబ్రా.. ఇలా తమ వేటను జాతీయం బీభత్సంగా వేటాడే క్రూర జంతువులు చాలానే ఉన్నాయి.

## స్మశానంలో పసిబిడ్డ ఏడుపు శబ్దాలు..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ కొత్తగూడెం డిసెంబర్ 21 : స్మశాన వాటిక దగరకు వెళ్ళి చూడగా పసి బాబు ఏడుపులు వినిపించాయి. స్మశానంలో పడి ఉన్న నవజాత మగ శిశువు ఏడుస్తూ కనిపించాడు. రెండు రోజుల క్రితం పుట్టినే నవజాత మగ శిశువును వ్యక్తులు అవదిలి వెళ్లారు. అమ్మ కోసం, పాల కోసం గుక్కపట్టిఏడుస్తూ ఉంటే స్థానికులు గుర్తించారు.

## పాక్ సైన్యానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న దాడులు..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ పాకిస్తాండిసెంబర్ 12 : భద్రతా పోస్ట్పై దాడి 16 మంది సైనికులు మృతి, 8 మందికి గాయాలు మా గురించిపఖుంఖ్వాలో భారీ దాడి జరిగింది. ఈ దాడిలో 16 మంది సైనికులు మరణించగా, 8 మంది గాయపడినట్లు సమాచారం. వెంటనే స్పందించిన భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. దాడి జరిగిన ప్రాంతలో సోదాలు కొనసాగుతున్నాయి. వాస్తవానికి ఈ దాడి దక్షిణ వజీరిస్థాన్లోని మకిన్లోని లిటా సార్ ప్రాంతంలోని పాకిస్తాన్ భద్రతా పోస్ట్పై జరిగింది. అయితే ఉగ్రదాడి అని అధికారులతో సహా పలువురు అనుమానిస్తున్నారు.

## బహిర్భూమికని వెళ్లి. తిరిగిరాని లోకాలకు విద్యార్థి..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 12 : తెలంగాణ వనపర్తి మండలం పెబ్బేరు ట్ట సమీపంలో రేడియంట్ ప్రైవేటుపాఠశాలలో హరీష్ (15) అనే విద్యార్థి 9వ తరగతి చదువుతున్నాడు. ఉదయం బహిర్భూమికని స్కూల్ వెనకాలకు హరీష్ ఇంకో విద్యార్థి కలిసి వెళ్ళారు. జాతీయం ప్రపంచ వార్తలు అయితే ఆ పక్కనే వేరుశనగ పంటకు అడవి పందుల నుంచి రక్షణ కోసం విద్యుత్ తీగలు అమర్చి.. వాటికి కరెంటు ప్రసరింపచేస్తున్నారు. ఇది గమనించని హరీశ్ ప్రమాదవశాత్తు వాటిని ముట్టుకున్నాడు.

## వీడు మాములోడు కాదు.. 11 మంది బాలికలతో ట్రైన్లో..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ విశాఖ డిసెంబర్ 21 :విశాఖలో హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టురట్టు అయ్యింది. కిరండోల్-విశాఖ ఎక్స్ ప్రెస్లో బాలికలను అక్రమ రవాణా చేస్తున్న రాకెట్ను పట్టుకున్నారు. రైల్వేస్టేషన్లో బాలికల అక్రమ రవాణా గుర్తించిన పోలీసులు 11 మందిని రెస్క్యూ చేశారు. ఈ బాలికలను అక్రమంగా తరలిస్తున్న నిందితుడు రవికుమార్ బిసోయ్ రైల్వే పోలీసుల అదుపులో ఉన్నాడు. రైల్వే పోలీసులకు, ఇతర అధికారులకు.. ఇలా, ఎవరికీ అనుమానం రాకుండా నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి బాలికల అక్రమ రవాణా చేస్తున్న విషయం బట్టబయలైంది. వీళ్లంతా ఒడిశా, ఛత్తీస్గఢ్, జార?ండ్, నేపాల్లోని మారుమూల ప్రాంతాలకు చెందిన బాలికలను పోలీసులు చెబుతున్నారు. న్యూస్ ఏంటంటే, ఇప్పటి వరకు ఈ ముఠా 100 మందికి పైగా బాలికలను అక్రమ రవాణా చేసినట్లు తెలుస్తోంది. ఈ ముఠా తరలించిన వందమంది బాలికలు, యువతుల పరిస్థితి ఏంటి? వాళు ఎక్కడ, ఏ పరిస్థితుల్లో ఉన్నారు? ఈ మొత్తం హ్యూమన్ట్రాఫికింగ్పై విశాఖ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం ఈ కేసును ఒడిశా పోలీసులకు బదిలీ చేయనున్నారు.




## అయిబాబోయ్.. ఎంత పే..ద్ద వింత ఆకారం..





మొదటి పేజీ తరువాయి :తాజాగా ఆ కోవకు చెందిన ఓ వీడియో సోషల్ మీడియాలో అవుతోంది. 17 సెకన్ల ఈ పుటేజ్ ఓట్లే అయినప్పటికీ.. ఇప్పుడు మీడియాలో కొడుతోంది. ప్రావరణలో దగ్గర భారీ నల్లటి ఆకారం దర్శనమిచ్చింది. ఆ ఆకారం సునాయాసంగా గోడలు ఎక్కడమే కాదు.. చెట్ల కొమ్మలు పట్టుకుని ఎంచక్కా పండ్లు తింటోంది. ఇంతకీ అదేంటని అనుకుంటున్నారా.? కాదు ఒరంగుటాన్(గొరిల్లా జాతికి చెందినది). ఈ ఒరంగుటాన్ కనిపించిన ప్రాంతం ఏంటన్న దానిపై స్పష్టత లేకపోగా.. అది మగ ఒరంగుటాన్ అని ఈస్ట్ కాలిమంటన్ నేచురల్ రిసోర్సెస్ కన్జర్వేషన్ ఏజెన్సీ పేర్కొంది. సరిహద్దులు, కంచెలు లేనటువంట ఉండే ఒరంగుటాన్లు..తరచుగా తమ సహచర ఒరంగుటాన్లు, ఆహారం కోసం నివాస ప్రాంతాలు లేదా రోడ్లపైకి ప్రవేశిస్తాయని ఏజెన్సీ తెలిపింది. కాగా, ఇండోనేషియాలోని సుమత్రా, కాలిమంటన్.. అలాగే మలేషియాలోని సబా, సరవాక్లలో ఎక్కువగా ఒరంగుటాన్లు కనిపిస్తాయి. పోంగో పిగ్మేయస్, పోంగో అబెలీ, పోంగో తపానులియెన్సిస్ వంటి జాతులు ఒరంగుటాన్లలో చాలా రేర్గా ఉంటాయి.

## స్మశానంలో పసిబిడ్డ ఏడుపుశబ్దాలు..





మొదటి పేజీ తరువాయి : ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే కొత్తగూడెం స్త్రీ మాత శిశు ఆసుపత్రికి తరలించారు త్రీ టౌన్ పోలీసులు. నవజాతి శిశువు ఎవరన్నది వివరాలు సేకరిస్తున్నారు కొత్తగూడెం పోలీసులు. అనంతరం పోలీస్ పర్యవేక్షణలో మాతా శిశు కేంద్రానికి తరలించి అక్కడ శిశువును పరీక్షించారు. ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు. ప్రస్తుతం వారి పర్యవేక్షణలో ఆరోగ్యంగానే ఉంది. ఇటీవల శిశువులనువదిలిపెడుతున్న చోటుచేసుకుంటున్నాయి. ఆ తల్లికి ఏ కష్టం వచ్చింది. అసలు ఎందుకు కనాలి. ఇలా ఎందుకు అనాథలా పసి పిల్లాడిని పడేయాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ పసి హృదయానికి అమ్మ కోసం, అమ్మ స్పర్శ కోసం ఎన్ని గంటలు నుంచో ఏడ్చి.. ఏడ్చి... కన్నీళ్లు ఇంకిపోయాయి. కడుపులో ఏమి లేక బిక్క మొహం వేసి.. నన్ను ఎవరు తీసుకువెళతారు.. ఎవరు లాలిస్తారో అన్నట్లు ఎండలో మగ్గిపోతూ అలాగే పడుకున్నాడు. తనకే నడక, మాటలు వచ్చి ఉంటే.. ఇంత కష్టం ఉండేది కాదేమో..

## తెలుగు రాష్ట్రాల్ల నెత్తురోడన రహదారులు.. ఏడుగురు దుర్మరణం



మొదటి పేజీ తరువాయి :ఈ ఘటనలో నలుగురు స్పాట్లో చనిపోయారు. మరో 10 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న వెంటనే.. పోలీసులు ఘటనా స్థలానికి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డవారిని హిందూపురం, బెంగుళూరు ఆసుపత్రులకు తరలించారు. మృతులు , అమరాపురంమండలాల చెందినవారిగా పోలీసుల ప్రాథమికంగా నిర్ధారించారు. దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.సమయంలో మినీ వ్యానులో 14 మంది ఉన్నట్లు వెల్లడించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంతో హైవేపై రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు రంగంలోకి దిగి అంతా క్లియర్ చేశారు. నల్గొండ జిల్లా దేవరకొండలో డ్రైవర్ నిద్రమత్తు కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఒకసారిగా వేగంగా వచ్చిన డీసీఎం దర్గా దగ్గర కూర్చున్న వారిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు.స్థానికులు ఇచ్చిన సమాచారంలో స్పాటికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గ్రామవాసులుగా గుర్తించారు. అతి వేగం, డ్రైవర్ నిద్ర మత్తులో డ్రైవ్ చేయడమే ప్రమాదానికి గల కారణమని ప్రయాణికులు చెబుతున్నారు. ఉర్సు గ్రామానికి వెళ్లేందుకు దర్గా గదిలో ఉన్న వారిపైకి డీసీఎం దూసుకెళ్లింది. ప్రమాదంలో ముగ్గురి చనిపోవడంతో వారి కుటుంబాల్లో విషాదం నింపింది.

# రైతు క్షేమమే అజెండా





మొదటి పేజీ తరువాయి :ధాన్యం సేకరణలో ఎక్కడ పొరపాట్లు జరగరాదు తేమ శాతం లో కచ్చితత్వం ఉండాలి ధాన్యం మిల్లుకు చేరగానే రైతుకు డబ్బు జమ గంగుర రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు పరిశీలించిన సీఎం చంద్రబాబు ధాన్యం సేకరణలో ఎక్కడ తప్పు జరగడానికి వీల్లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు ఐవిఆర్ఎస్ల ద్వారా రైతుల నుంచి తానే అభిప్రాయాలు సేకరిస్తానని తెలిపారు అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదని రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్మెంట్ కనిపించాలని సూచించారు. ప్రేమ శాతం నమోదు ఇతరత్రా అంశాల్లో ఎగుమతి దిగుమతి దగ్గర ఒకేలా కచ్చితత్వం ఉండాలన్న సీఎం ఇందులో ఎక్కడ తప్పు జరిగిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు కృష్ణా జిల్లా పెనుమనూరు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. విజయవాడ సమీపంలో గంగూరులో రైతు సేవా కేంద్రాన్ని సీఎం చంద్రబాబు మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా సిబ్బంది రైతులు అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ధాన్యం సేకరణ మొదలు మిల్లులకు ఎగుమతి చేసే ప్రక్రియ మొత్తాన్ని సీఎం చంద్రబాబు క్షుణ్ణంగా పరిశీలించారు. తూకంలో హెచ్చుతగ్గులు, తేమ శాతంలో లొసుగులు వంటి అంశాలను స్వయంగా తెలుసుకున్నారు రైతుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకోవడమే కాక భీమ శాతంలో మార్పులు ఎందుకు వస్తున్నాయి అంటూ అధికారులు రైతుల నుంచి వివరణ తెలుసుకున్నారు తేమ శాతం నిర్ధారణ చేసే మిషన్ పనితనాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులకు ఐవీఆర్ఎస్ పై ఎప్పటికప్పుడు తనకు ఫీడ్ బ్యాక్ పంపాలని సీఎం చంద్రబాబు సూచించారు టీం శాతంలో సేవా కేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని వస్తే దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు సేవా కేంద్రంలో ఒక రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవ కేంద్రం సిబ్బంది చూపించారు ధాన్యం తను ఎలా అమ్ముతున్నది సీఎంకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు మిషన్ కోత వల్ల ఐదారు వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోపియల్ ప్లాంట్ వాళ్ళు తీసుకుంటే మరో 5 వేల రూపాయల వరకు వస్తుందని తెలిపారు.కోస్తే ఎకరానికి రూపాయలు 6000 కోతకు మరో 6000 కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు. తూకానికి మరో 3000 రూపాయలు ఖర్చు అయ్యేదని అన్నారు ఈ లెక్కన అన్ని కలుపుకొని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే 25000 దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోతలేదు.. డబ్బులు కచ్చితంగా నే వస్తున్నాయని చెప్పారు ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే ం ఒకటిగా లేదా వేర్వేరుగా పంట కోత కోస్తే పార్టీ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబు సేవా కేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు ఎవరి దగ్గర అయితే బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సూచించారువరి పంట వేసే రకం తినగలిగేది అయ్యి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రోడక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమ శాతాన్ని ఎలా గమనిస్తారు పరిశీలించారు సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సూచించారు

## గ్యాస్ ట్యాంకర్ ట్రక్కు ఢీ.. 40 వాహనాలు అగ్నికి ఆహుతి..



మొదటి పేజీ తరువాయి : అక్కడ ఏమి జరిగిందో అర్థం అయ్యే సరికే మంటలు చాలా వాహనాలకు వ్యాపించాయి. అంతేకాదు ఆ మంటలు రోడ్డు పక్కన ఉన్న ఫ్యాక్టరీని చుట్టుముట్టాయి. కొద్దిసేపటికే చుట్టుపక్కల ప్రాంతాల్లో హాహాకార కేకలు మిన్నంటాయి. ఏం జరిగిందో జనాలకు అర్థమయ్యే సరికే ప్రాంతమంతా అగ్నిగుండంగా మారింది. కార్లలో కూర్చున్న వారు క్షణాల్లోనే దగ్ధం అయ్యారు. క్రమంగా హైవేపై వెళ్లే వాహనాలకు ఈ అగ్ని వ్యాపించింది. అసలు మంటలు ఎలా చెలరేగాయి అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందరు తమ ప్రాణాలు కాపాడుకునే పనిలో పడ్డారు. ఎలాగోలా పోలీసు అడ్మినిస్ట్రేషన్ కు ఈ ప్రమాదం గురించి సమాచారం అందించారు. రంగంలోకి దిగవ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకునిరంగంలోకి దిగన సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఘోర ప్రమాదంలో ఇప్పటి వరకు 11 మంది చనిపోయారు. వాస్తవానికి జైపూర్-అజ్మీర్ హైవేపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ముందు.. నింపిన ట్యాంకర్ అజ్మీర్ నుంచి జైపూర్ వైపు వస్తోంది. ఈ క్రమంలో ట్యాంకర్ యూ టర్న్ తీసుకుంది. కొన్ని వాహనాలు నిలిచి దారి కోసం చూస్తున్నాయి. ఇంతలో జైపూర్ నుంచి లోడ్తో కూడిన లారీ వస్తూ ట్యాంకర్ను ఢీకొట్టింది. లారీ ఢీ కొనడం వల్ల ట్యాంకర్ నుంచి గ్యాస్ లీకైంది. గ్యాస్ ద్రవ రూపంలో లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. గ్యాస్ వేగంగా వ్యాపించడంతో మంటలు కూడా అంతే వేగంగా వ్యాపించి చుట్టుపక్కలమంటలు చుట్టుముట్టాయి. 40కి పైగా వాహనాలు అగ్నికి ఆహుతి జైపూర్-అజ్మీర్ హైవేపై కొన్ని సెకన్ల వ్యవధిలో మంటలు ఒక్కొక్కటిగా 40 కార్లను చుట్టుముట్టడంతో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. తొలుత 200 మీటర్ల విస్తీర్ణంలో మంటలు వ్యాపించగా, తర్వాత దాదాపు కిలోమీటరు మేర మంటలు వ్యాపించాయి. వాహనాల్లో కూర్చున్న వ్యక్తులు వాహనాల తలుపులు తెరిచి పరుగులు తీశారు. మంటలు అంటుకున్నాయి. ఈ ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతానికి కేవలం 100 మీటర్ల దూరంలోనే ముడి చమురు పైప్లైన్ వెళుతోంది.

## పాక్ సైన్యానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న దాడులు..



మొదటి పేజీ తరువాయి : అయితే ఈ దాడికి తమ పనే అంటూ ఇప్పటి వరకు ఏ సంస్థ బాధ్యత వహించలేదు. ఖైబర్ పఖువ్వా ప్రతి రోజూ దాడులు జరిగుతున్న ప్రాంతంగా మారిపోయింది. ఇక్కడ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఈ దాడులకు తెహ్రీక్-ఏ-తాలిబాన్ (టీటీపీ) కారణమని పాకిస్తాన్ ఆరోపిస్తోంది. ఆఫ్ఘనిస్తాన్లోని టీటీపీ ఫైటర్లకు ఆఫ్ఘన్ తాలిబాన్ ప్రభుత్వం ఆశ్రయం ఇస్తోందని కూడా ఆరోపించింది. ఇటీవల.. ఖైబర్ పస్తుంఖ్వా ప్రావిన్స్ ముఖ్యమంత్రి అలీ అమీన్ గండాపూర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శాంతి, భద్రతలను కాపాడుకావాలన్నా.. దాడులు ఆగాలన్నా.. ఆఫ్ఘనిస్తాన్లో ఉన్న తాలిబాన్ ప్రభుత్వంతో చర్చలు మాత్రమే మార్గమని అన్నారు . అలీ అమీన్ ఇమ్రాన్ ఖాన్ కి సంబంధించిన పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీలోని ఫైర్నాయకుడుల్లో ఒకడుగా పరిగణించబడ్డాడు. పాకిస్థాన్లో ప్రతిరోజూ బాంబు పేలుళ్లు గత కొన్నేళ్లుగా పాకిస్థాన్ ప్రజలు పేలుళ్లు, దాడులతో సహజీవనం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో పేలుళ్లు, దాడుల సర్వసాధారణంగా మారిపోయాయి. కొద్ది రోజుల క్రితం కూడా పాకిస్థాన్లో బాంబు పేలుడు జరిగింది. పాకిస్థాన్లోని క్వెట్టా రైల్వే స్టేషన్లో భారీ పేలుడు సంభవించింది, ఇందులో 25 మంది మరణించారు. 50 మందికి పైగా గాయపడ్డారు. పాకిస్థాన్లోని ఉత్తర వజీరిస్థాన్లో జరిగిన బాంబు పేలుడులో నలుగురు భద్రతా సిబ్బంది మరణించగా, పలువురు గాయపడ్డారు. అంతేకాదు ఖైబర్ పఖున్ఖ్వాలోని పాఠశాల సమీపంలో బాంబు పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఇద్దరు చిన్నారులు చనిపోయారు.

## బహిర్భూమికని వెళ్లి. తిరిగిరాని లోకాలకు విద్యార్థి..



మొదటి పేజీ తరువాయి : దీంతో తీగలకు ఉన్న విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు హరీశ్. సమాచారం అందుకున్న రేడియంట్ స్కూలు సిబ్బంది హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. విద్యార్థిని పరిశీలించిన డాక్టర్లు హరీశ్ మృతిచెందినట్లు ధృవీకరించారు. విద్యుత్ ఘాతానికి గురైన హరీష్ (15) స్వస్థలం నాగర్ కర్నూలు జిల్లా చిన్నంబావి మండలం పెద్దమరు గ్రామం. తండ్రి భాస్కరావుకు ఇద్దరు సంతానం ఇద్దరూ రేడియంట్ స్కూల్ లోనే చదువుతున్నారు. పెద్ద కుమారుడు, మృతుడు హరీశ్ 9వ తరగతి చదుతున్నాడు... చిన్నబాబు 7వ తరగతి అభ్యసిసమాచాంబంధువులుజిల్లాఆస్పత్రికిచేరుకున్నారు.మంచివిద్యాబుద్ధులు నేర్పించకుంటాడని స్కూల్కు పంపిన తమ తనయుడు.. అలా విగత జీవిగా పడి ఉండడాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఆసుపత్రి వద్ద మృతుని తల్లిదండ్రులు, బంధువులు గుండెలవిసేలా రోదించారు. ఆ దృశ్యాలు అందరినీ కలచివేశాయి. ఇక విద్యార్థి మరణవార్త తెలుసుకుని పలు విద్యార్థి సంఘాలు బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపాయి. మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలా విగత జీవిగా పడి ఉండడాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఆసుపత్రి వద్ద మృతుని తల్లిదండ్రులు, బంధువులు గుండెలవిసేలా రోదించారు. ఆ దృశ్యాలు అందరినీ కలచివేశాయి. ఇక విద్యార్థి మరణవార్త తెలుసుకుని పలు విద్యార్థి సంఘాలు బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపాయి. మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వీడు మాములోడు కాదు.. 11 మంది బాలికలతో ట్రైన్లో..



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖ డిసెంబర్ 21 :విశాఖలో హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టురట్టు అయ్యింది. కిరండోల్-విశాఖ ఎక్స్ ప్రెస్లో బాలికలను అక్రమ రవాణా చేస్తున్న రాకెట్ను పట్టుకున్నారు. రైల్వేస్టేషన్లో బాలికల అక్రమ రవాణా గుర్తించిన పోలీసులు 11 మందిని రెస్క్యూ చేశారు. ఈ బాలికలను అక్రమంగా తరలిస్తున్న నిందితుడు రవికుమార్ బిసోయ్ రైల్వే పోలీసుల అదుపులో ఉన్నాడు. రైల్వే పోలీసులకు, ఇతర అధికారులకు.. ఇలా, ఎవరికీ అనుమానం రాకుండా నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి బాలికల అక్రమ రవాణా చేస్తున్న విషయం బట్టబయలైంది. వీళ్లంతా ఒడిశా, ఛత్తీస్గఢ్, జార?ండ్, నేపాల్లోని మారుమూల ప్రాంతాలకు చెందిన బాలికలను పోలీసులు చెబుతున్నారు. న్యూస్ ఏంటంటే, ఇప్పటి వరకు ఈ ముఠా 100 మందికి పైగా బాలికలను అక్రమ రవాణా చేసినట్లు తెలుస్తోంది. ఈ ముఠా తరలించిన వందమంది బాలికలు, యువతుల పరిస్థితి ఏంటి? వాళ్లు ఎక్కడ, ఏ పరిస్థితుల్లో ఉన్నారు? ఈ మొత్తం హ్యూమన్ట్రాఫికింగ్పై విశాఖ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం ఈ కేసును ఒడిశా పోలీసులకు బదిలీ చేయనున్నారు.

## మందుబాబులకు ఇయర్‌గిఫ్ట్



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖ డిసెంబర్ 21 : ఇది కదా కావాల్సింది. ఆంధ్ర ప్రదేశ్ అధికారంలోకి రాగానే తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సీఎంగా ఛార్జ్ తీసకోగానే.. చంద్రబాబు.. ఆ దిశగా తీవ్ర కసరత్తు చేసి నూతన మద్యం పాలసీని ప్రవేశపెట్టారు. అయితే నాణ్యమైన మద్యం అందుబాటులోకి వచ్చినప్పటికీ.. ధరలు మాత్రం పెద్దగా తగ్గలేదని మందుబాబులు చిన్నబుచ్చున్నారు. వారికి లేటెస్ట్ గుడ్ న్యూస్ ఏంటంటే.. ప్రభుత్వం చర్చలు అనంతరం సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్ను తగ్గించేశాయి. దీంతో సదరు కంపెనీల నుంచి రాష్ట్ర బెవరేజస్ సంస్థ లిక్కర్ కొనే రేటు తగ్గింది. ఈ కారణంగా వివిధ బ్రాండ్ల మద్యం ఒక్కో క్వార్టర్ ధర రూ.30 వరకూ తగ్గుతోందట. ఇది మద్యం ప్రియులకు ఊరటనిచ్చే విషయంగానే చెప్పాలి. ఇక లిక్కర్ రేట్స్ విషయంలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలానే బెల్ట్ షాపులకు మద్యం అమ్మితే.. ఆ షాపులకు మొదటి తప్పు కింద రూ.5 లక్షలు ఫైన్ వేయనున్నట్లు తెలిపారు. రెండోసారి అదే తప్పు రిపీట్ చేస్తే షాపు లైసెన్స్ క్యాన్సిల్ అవుతుందని క్లియర్ కట్గా చెప్పేశారు. మా గురించి సహాయం ప్రతి షాపు దగ్గర ధరల పట్టిక బోర్డులు ఉండాలని సూచించారు.ఆకస్మిక తనిఖీలతో పాటుగా.. టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. షాపుల ఓనర్లపై ఎవరు కమిషన్స్ కోసం ఒత్తిడి చేసినా ఊరుకోనని చంద్రబాబు పార్టీ ఇచ్చారు.వేయనున్నట్లు తెలిపారు. రెండోసారి అదే తప్పు రిపీట్ చేస్తే షాపు లైసెన్స్ క్యాన్సిల్ అవుతుందని క్లియర్ కట్గా చెప్పేశారు. మా గురించి సహాయం ప్రతి షాపు దగ్గర ధరల పట్టిక బోర్డులు ఉండాలని సూచించారు.ఆకస్మిక తనిఖీలతో పాటుగా.. టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. షాపుల ఓనర్లపై ఎవరు కమిషన్స్ కోసం ఒత్తిడి చేసినా ఊరుకోనని చంద్రబాబు పార్టీ లీడర్లకు కూడా వార్నింగ్ ఇచ్చారు.

# దుర్గి మండలంలోని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి డిసెంబర్ 21:పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలంలోని జిల్లా కలెక్టర్ సూచనల మేరకు దుర్గి మండలాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా ఉంచాలని ప్రతి గ్రామం లోని గ్రామపంచాయతీలు సచివాలయ ప్రాంగణాలు శుభ్రంగా ఉంచుట రోడ్లపక్క చెత్తా,చెదారం , డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచుట పేరుకుపోయిన మట్టిని, చెత్తను తొలగించి కాలువలను శుభ్రపరచుట. ప్రతి ఇంటి నుండి చెత్త ను సేకరించి తరలించడ మైయినది.అడిగొప్పుల మెయిన్ రోడ్ లో చెత్తా ,చెదారం తొలగించటం జరిగింది, ఆత్మకూరు మెయిన్ రోడ్ దగ్గర ముళ్ళ చెట్లు తొలగించుట , సైడ్ కాలువను శుభ్రపరచుట అడ్డుపడిన మట్టిని వేస్ట్ చెత్తని తీసివేయటం, పోలేపల్లి,అడిగొప్పల, నెహ్రూ నగంగ్రామస్థులు సమన్వయంతో స్వచ్ఛంద్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. కోలగుట్ల, దుర్గి మండలం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా అన్ని రోడ్ సైడ్స్ చెత్త కుప్పలు రోడ్ల వెంట కంపచెట్లను తొలగించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు ,అందరూ పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..



ఐ ఎన్ బి టైమ్స్ న్యూస్ రెంటచింతల డిసెంబర్ 21:మండల కేంద్రమైన రెంటచింతల లోని ప్రధాన రహదారి వెంబడిగల వైయస్ఆర్ విగ్రహం వద్ద మాజి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.వై.సి.పి మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాజీ సీఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం కేకును కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం పులిహోర పంపిణీ చేశారు,సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రతి పక్షంలో ఉన్న వైసిపి ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని,తండ్రి ఆశయాలనే ఊపిరిగా భావిస్తూ,అనునిత్యం ప్రజల కోసం పరితపిస్తూ,పరిపాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచి,తండ్రిని మించిన తనయుడుగా ప్రజల మన్ననలను అందుకున్న,మాజీ ముఖ్యమంత్రి వర్యులు,వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సి పి పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల కృష్ణారెడ్డి,పులి కోటిరెడ్డి,ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ , నవ్వులూరి చెన్నారెడ్డి,ఇగుటూరి మల్లారెడ్డి, ఎర్రెద్దు శ్రీనివాస్ రెడ్డి , మంచికల్లు చంద్రారెడ్డి,పాలవాయి చంద్రారెడ్డి,ఎక్స్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 25 లక్షల వ్యయంతో వడివడిగా సిమెంట్ రోడ్ల పనులు..మాజీ ఎంపిపి గొంటు సుమంత్ రెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ న్యూస్ రెంటచింతల డిసెంబర్ 21: అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ ఎంపిపి గొంటు సుమంత్ రెడ్డి,మాజీ పిహెచ్సి చైర్మన్ బోడపాటి రామకృష్ణ,మాజీ ఎంపిటిసి మర్రి రాజ్ కుమార్(బాబు)అన్నారు.రెంటచింతల లో అత్యంత ప్రాచుర్యం పొందిన కానుక మాత దేవాలయం,లూథరన్ చర్చి కి ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయాలకు వస్తూ ఉంటారని వారందరి సౌకర్యార్థం 10 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు ను,స్థానిక సుబ్బన్న తోట లోని పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వెల్లు రోడ్డును 15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మండలంలో ప్రతి గ్రామానికి యుద్ధప్రాతిపదికన సిమెంటు రోడ్లను వేయిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదేనన్నారు.గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో సిమెంటురోడ్లు,పలు కమ్యూనిటీ హాల్లును నిర్మించారన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లె పండుగ వారోత్సావాల్లో భాగంగా అన్ని గ్రామాలలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో సిమెంటు రోడ్లను నిర్మిస్తున్నామన్నారు.

# గల్ఫ్ స్పిక్ లేబర్ క్యాంపును సందర్శించిన ప్రధాని మోదీ..



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖ డిసెంబర్ 21 : భారత కార్మికులతో కలిసి అల్పాహార విందు! ప్రధాని నరేంద్ర మోదీ తన రెండు రోజుల పర్యటన నిమిత్తం కువైట్ చేరుకున్నారు. తన పర్యటనలో మొదటి రోజు ప్రధాని మోదీ గల్ఫ్ స్పైక్ లేబర్ క్యాంపును సందర్శించారు. ఇక్కడ ఆయన భారతీయ కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి ప్రధాని మోదీ అల్పాహార విందు చేశారు. 43 ఏళ్లలో గల్ఫ్ దేశం కువైట్లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. కువైట్ పర్యటన సందర్భంగా, ప్రధాన మంత్రి షేక్ సాద్ అల్ అబ్దుల్లా స్పోర్ట్స్ కాంప్లెక్స్లో జరిగిన 'హలా మోదీ' కార్యక్రమంలో భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమయంలో, అతను బ్లూ కాలర్ భారతీయ కార్మికులు నివసించే లేబర్ క్యాంపును కూడా సందర్శించాడు. కువైట్లో భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ ఇక్కడ మినీ ఇండియా ఆవిర్భవించిందని అన్నారు. భారతదేశంలోనిప్రతి ప్రాంతం నుండి ప్రజలు ఇక్కడికి వచ్చారని ప్రధాని చెప్పారు. కువైట్లో భారతీయులు అతిపెద్ద ప్రవాస సంఘంగా ఉన్నారు. కువైట్లోని వివిధ రంగాలలో దాదాపు 1 మిలియన్ల మంది పని చేస్తున్నారు. గల్ఫ్ స్పిక్ లేబర్ క్యాంప్లో 90% కంటే ఎక్కువ మంది బ సంభాషించారు. భారత్ నుంచి ఇక్కడికి రావడానికి నాలుగు గంటల సమయం పడుతుంది. కాని భారత ప్రధాని ఇక్కడికి రావడానికి నాలుగు దశాబ్దాలు పట్టిందన్నారు మోదీ. ఎన్నో దశాబ్దాల నుంచి ఇక్కడికి భారతీయులు ఉపాధి కోసం వస్తున్నారు. ప్రతి ఏటా ఇక్కడికి వచ్చే వాళ్ల సంఖ్య పెరుగుతోంది. మీరు కువైట్కు భారతీయతను జోడించారు. కువైట్లో ఉపాధి పొందుతున్న ప్రతి భారతీయుడికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.గతంలో కూడా విదేశాల్లోని భారతీయ కార్మికులతో ప్రధాని మోదీ. సమావేశమై వారితో సంభాషించిన సందర్భాలు అనేకం ఉన్నాయి.2016లో ప్రధాని మోదీ సౌదీ అరేబియాలోని రియాద్లోని ఎల్అండ్ కార్మికుల నివాస సముదాయాన్ని సందర్శించారు.రియాద్ లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్కు చెందిన ఆల్ ఉమెన్ ఐటీ, ఐటీఈఎస్ సెంటర్ను కూడా ఆయన సందర్శించారు. అదే సంవత్సరం, ప్రధాని మోదీ ఖతార్లోని దోహాలోని కార్మికుల శిబిరాన్ని సందర్శించారు. అంతకుముందు 2015లో, ప్రధాని మోడీ అబుదాబిలోని లేబర్ క్యాంపును సందర్శించారు. అక్కడ వలస కార్మికుల సంక్షేమం కోసం భారతదేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి వారి శిబిరాల వద్ద భారతీయ కార్మికులతో సంభాషించారు. భారత ప్రభుత్వం వారికి సహాయపడే మార్గాలను చర్చించారు. సురక్షితమైన, చట్టబద్ధమైన వలసలను నిర్ధారించడానికి ప్రధాని మోదీ కూడా నిరంతరం కృషి చేస్తున్నారు. ఉపాధి ప్రయోజనాల కోసం భారతీయుల వలసలను సులభతరం చేయడానికి, దుర్వినియోగాల పరిధిని తగ్గించడానికి 2014లో ప్రారంభించికువైట్లో ఉపాధి పొందుతున్న ప్రతి భారతీయుడికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.గతంలో కూడా విదేశాల్లోని భారతీయ కార్మికులతో ప్రధాని మోదీ. సమావేశమై వారితో సంభాషించిన సందర్భాలు అనేకం ఉన్నాయి.2016లో ప్రధాని మోదీ సౌదీ అరేబియాలోని రియాద్లోని ఎల్అండ్ కార్మికుల నివాస సముదాయాన్ని సందర్శించారు.రియాద్ లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్కు చెందిన ఆల్ ఉమెన్ ఐటీ, ఐటీఈఎస్ సెంటర్ను కూడా ఆయన సందర్శించారు. అదే సంవత్సరం, ప్రధాని మోదీ ఖతార్లోని దోహాలోని కార్మికుల శిబిరాన్ని సందర్శించారు. అంతకుముందు 2015లో, ప్రధాని మోడీ అబుదాబిలోని లేబర్ క్యాంపును సందర్శించారు. అక్కడ వలస కార్మికుల సంక్షేమం కోసం భారతదేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి వారి శిబిరాల వద్ద భారతీయ కార్మికులతో సంభాషించారు. భారత ప్రభుత్వం వారికి సహాయపడే మార్గాలను చర్చించారు.

